అధ్యయనం

తెలుగు కళాసాంస్కృతిక సాహిత్య చర్చా వేదిక

హైదరాబాద్ విశ్వవిద్యాలయం-గచ్చిబౌలి, హైదరాబాద్

ఫోన్:9963709032,9493971126

హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఎంతో మంది మేధావులను, సాహితీవేత్తలను, రాజకీయ నాయకులను అందించింది. ఎన్నో మేధోపరమైన చర్చలకు ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పించింది. తెలుగుశాఖలో చదువుకున్న ఎంతోమంది అనేక రంగాల్లో లబ్ధప్రతిష్ఠులుగా ఉన్నారు. వారు ఇక్కడ చదువుతున్న కాలంలో అందించిన సామాజిక, సాహితీ చైతన్యం ఆదర్శనీయం. వారు కొన్ని సామాజిక, సాహిత్య ఉద్యమాలకు దార్శనికులుగానూ ఉన్నారు. వారు అందించిన చైత్యన్యపు వెలుగులో తెలుగు శాఖ ఎమ్.ఏ, ఎం.ఫిల్, పిహెచ్.డి. పరిశోధక విద్యార్థులుగా, సామాజిక బాధ్యతగల పౌరులుగా వారి ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించే బాధ్యతను తీసుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

“**అధ్యయనం**’ తెలుగు కళా సాంస్కృతిక సాహిత్య చర్చా వేదిక’ ఈరోజు హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో (19/08/2015) ప్రారంభ సమావేశాన్ని జరుపుకొంటోంది. ప్రొ. జయధీర్ తిరుమలరావు గారు వక్తగా ‘తెలుగు సాహిత్యం-పరిశోధన-కొత్తకోణాలు’ అనే సామయికమైన, అత్యంత ఆవశ్యకమైన అంశాన్ని చర్చించటం మాకెంతో ప్రోత్సాహకంగా ఉందని తెలియజేస్తున్నాం. ఈ ఉపన్యాస పరంపరను కొనసాగించాలని ఈ వేదిక భావిస్తోంది. ఈ చర్చావేదిక నిర్వహిస్తోన్న, నిర్వహించబోయే కార్యక్రమాల్లో మీరంతా ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములై, ఈ వేదికను మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తున్నాం. మీ విలువైన సూచనల స్వీకరణకు వేదిక సదా సిద్ధంగా ఉంటుంది. ఈ వేదిక ఎటువంటి రాజకీయ పార్టీలకుగానీ, సంఘాలకుగానీ అనుబంధంకాదు. అనేక భావనల సంఘర్షణలకు, తద్వారా సాహిత్య విలువల వృద్ధికీ, పరిశోధనల స్థాయినీ, ప్రయోజనాన్ని పెంచే వేదికగా ఉంటుంది. వివిధ విశ్వవిద్యాలయాలలో తెలుగు సాహిత్యాన్ని ప్రత్యేకాంశంగా అధ్యయనం చేస్తున్న విద్యార్థులను ఈ వేదిక ద్వారా సాదరంగా ఆహ్వానిస్తున్నాం. వారి సామాజిక, సాహిత్య అవసరాలను తీర్చటం ఈ వేదిక ప్రధాన లక్ష్యం. తదనుగుణంగా ఈ వేదిక స్థూలంగా ఈ కింది ఆశయాలను, లక్ష్యాలను సాధించటానికి కృషిచేస్తుంది.

‘అధ్యయనం’ తెలుగు కళాసాంస్కృతిక సాహిత్య చర్చావేదిక ఆశయాలు-లక్ష్యాలు

1. తెలుగు భాషా సాహిత్యాల పరిశోధన గమ్యం-గమనంపై నిరంతరం చర్చిస్తుంది.
2. తెలుగులోని వివిధ సాహిత్య ప్రక్రియలపై, ముఖ్యంగా వాటి వస్తు,రూపాలపై శాస్త్రీయంగా చర్చిస్తుంది.
3. వివిధ సామాజిక శాస్త్రాల సూత్రాల అనువర్తనతో తెలుగు సాహిత్యాన్ని నిపుణులచేత మూల్యాంకనం చేయిస్తుంది.
4. వివిధ సాహిత్య ఉద్యమాల ప్రతినిధులచేత ఆ ఉద్యమాలు ఎదుర్కొన్న అనుభవాలను వారి ముఖతానే వినిపించడం.
5. సాహితీవేత్తలతో, విమర్శకులతో, భాషావేత్తలతో, కళాకారులతో ముఖాముఖిని ఏర్పాటుచేయిస్తుంది.
6. సాహిత్య,సామాజికాది వ్యాస రచనపై కార్యశాలలను నిర్వహిస్తుంది.
7. పరిశోధన పత్రం రచన-సమర్పణలపై నిపుణులచేత పాఠాలుంటాయి.
8. వివిధ భాషా సాహిత్యాల్లో నిపుణులైన వారిచేత ఆయా భాషా సాహిత్యాలను మౌలికంగా పరిచయం చేయిస్తుంది.
9. అంతరించిపోతున్న కళలను భావి తరాలకు అందించే ప్రయత్నంలో భాగంగా ఆయా కళాకారులచేత ఆయా కళా ప్రదర్శనలను ప్రదర్శింప చేయిస్తుంది.
10. పరిశోధకులకు సిద్ధాంత గ్రంథ రచనపై అవసరమైన, సమకాలీనమైన మెళకువల్ని, అభివృద్ధులను నిపుణులచేత చెప్పించటం.
11. అనుకూలమైన వాతావరణంలో పరిశోధన వ్యాసాల సంకలనాలను ముద్రిస్తుంది.
12. స్థూలంగా పై అంశాల ఆధారంగా ఏదో ఒక అంశంపై ప్రతి 15 రోజులు లేదా 30 రోజులకు ఒకసారి కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

13 భవిష్యత్తులో ఇతర విశ్వవిద్యాలయ విద్యార్థులతో చర్చించి, సాధ్యమైనన్ని శాఖలను ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తుంది.

14 వివిధ సందర్భాలను పురస్కరించుకొని జరిగే విషయాల అధారంగా కవి సమ్మేళనాలను నిర్వహిస్తుంది.

15 సామయికంగా వచ్చే వివిధ సందర్భాల పురస్కృతంగా కార్యక్రమాలను రూపొందిస్తుంది.